# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 83 | విశాఖపట్నం | 23-12-2025 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 83 | VISAKHAPATNAM | 23-12-2025 TUESDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram










# డ్వాక్రా సంఘాలకు కొత్త బాధ్యతలు!

(అమరావతి, పతాకం న్యూస్

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. వరుస పథకాలను అమలు చేస్తోంది. డ్వాక్రా సంఘాల బలోపేతం కోసం మద్దతు అందిస్తోంది. రివాల్వింగ్ ఫండ్ కేటాయింపు ద్వారా ఆర్థికంగా చేయూతనిస్తోంది. తాజాగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘాలకు కొత్త బాధ్యతలు అప్పగించనుంది. ఆదాయం సైతం పెరగనుంది. ఏపీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు కీలక బాధ్యతలు అప్పగించనుంది. ఏపీలోని ప్రభుత్వ స్కూళ్లల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉంది. ఈ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను మహిళా సంఘాలకు అందించనుంది. ఇప్పటికే రాష్ట్రంలోని కడప, జమ్మలమడుగు వంటి ప్రాంతాల్లో స్మార్ కిచెన్లను మహిళా సంఘాలకు అప్పగించడంతో సక్సెస్ అయింది. దీంతో త్వరలో మరో 33 స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను కూడా వారిని ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వంట వండటమే కాకుండా ప్యాకింగ్, సమయానికి భోజనం పంపించడం, వ్యర్థాల నిర్వహణ వంటి బాధ్యతలను మహిళలకు అప్పగించనున్నారు.

అదే విధంగా ఇక నుంచి రాష్ట్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నేచురల్ ఫార్మింగ్ కూరగాయ లు పండిస్తున్నారు. వీటిని మధ్యాహ్న భోజనం పథకానికి ఈ విధంగా పండించిన కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంకు సరఫరా చేయడం వల్ల వారికి ఆదాయం లభిస్తుంది. అలాగే సేంద్రీ య వ్యవసాయంపై మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇందుకు మండల సమాఖ్యలు సహాయం చేయనున్నాయి. ఆర్గానిక్ కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంలో ఉప యోగించడం వల్ల పిల్లలకు పోషక విలువలు కూడా పెరగనున్నాయి. అంతేకాకుండా మహిళలకు ఉపాధి తో పాటుగా ఆదాయం సమ కూరనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహాలోనే అమలు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. డ్వాక్రా సంఘాలకు దీని ద్వారా ఉపాధితో పాటుగా ఆర్థికంగా ప్రయోజనం కలగనుంది.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై
# సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రం లో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు. సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమ గ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రా లుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపో వడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికా రులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భా గంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025--26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికా రులు చెప్పారు. మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

## యువతకు సరైన వేదిక కోసమే
# పార్టీ పెట్టా: పవన్

**మంగళగిరి, పతాకం న్యూస్:** జనసేన పార్టీ తరఫున నామినేటెడ్ పదవులు పొందిన వారితో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'పదవి-బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి జనసేన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన 3,400 మందికి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. "పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించి గౌరవించాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. మరో 60 మంది జనసేన నేతలకు పదవులు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపాం. అనేక సామాజికవర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. రెల్లి సమాజికవర్గానికీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికీ అవకాశాలు ఇచ్చాం. బాలినేని అనేక ఇబ్బందులు పడ్డారు, నిజమైన రాజకీయ నాయకుడు ఆయన. పోలీసులు కొడుతున్నా పార్టీ జెండా వదలని మహిళకు పదవి ఇచ్చాం. సామాజిక మాధ్యమాల్లో స్వచ్ఛందంగా పనిచేసే వారికి అండగా ఉన్నాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. ఓడిపోయినా నిలబడినందుకే మీ అందరికీ పదవులు వచ్చాయి. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి. యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టా. కొత్త పంథాను నమ్ముకుని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారు. సిద్ధాంతాలు వదల్లేక వేలమంది యువత చనిపోయారు. ఐడియాలజీ సరైంది కాకుంటే అనేక ఇబ్బందులు వస్తాయి. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలి. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని



కోరుతున్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

"పొరుగు రాష్ట్రాల్లో జరిగే ప్రతి వివాదం మనపై ప్రభావం చూపిస్తుంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘర్షణల ప్రభావం మనపై పడుతుంది. బంగాల్ నుంచి బందరుకు అనేకమంది కూలీలు వలస వస్తున్నారు. భాష, సంస్కృతిని గౌరవించుకోకుంటే అనేక సమస్యలు వస్తాయి. పని చేసేందుకు మనకు మూడున్నర ఏళ్ల సమయం ఉంది. చిన్నదైనా, పెద్దదైనా మీ పదవిని సమర్థంగా నిర్వహించాలి. ఏ పదవినీ తక్కువగా భావించవద్దు, మీ పనితీరుపైనే భవిష్యత్ ఆధారపడి ఉంది. రోడ్డు వేయాలని కోరుతూ కూడా నా వద్దకు వస్తున్నారు. సమాజంపై ఎంతో కోపం ఉండటం వల్లే యువత అడవుల్లోకి వెళ్లారు. ప్రజా స్వామ్య పాలనలో నిజాయతీ, చిత్తశుద్ధి, పారదర్శకత ఉండాలి. కొందరు నేతలు రౌడీలకు అండగా ఉండే పరిస్థితికి వచ్చేశారన్నారు.



**రైల్వే టికెట్ ధరల పెంపు..**

**26 నుంచి అమల్లోకి..**

2లో



**కళలను ప్రోత్సహించడమే లక్ష్యం - జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు: మంత్రి కందుల దుర్గేశ్**

2లో




పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## యధేచ్ఛగా నార్కోటిక్స్

రాష్ట్రంలో నార్కోటిక్స్ అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ గంజాయి, డ్రగ్స్, లిక్విడ్, చాక్‌లెట్లు రూపేణా రవాణా వాహనాలు, రైళ్ల ద్వారా పెద్దయెత్తున నిల్వలు చేరుతున్నాయి. ఫలితంగా యువత, విద్యార్థులు, టీనేజర్లు పక్కదారి పడుతున్నారనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. అంతేకాకుండా గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులు ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తుండటంతో పాటు దాడులు, మెడలోని బంగారు ఆభరణాలు లాక్కెళ్లడం వంటి సంఘటనలు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయి. ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో గంజాయిని అరికట్టడంలో కొంతమేర సఫలీకృతులైనప్పటికీ, ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రానికి గంజాయి, మాదక ద్రవ్యాలు దిగుమతికి అడ్డుకట్ట పడలేదు. ఇందుకు తాజా ఉదాహరణగా ప్రకాశం జిల్లాలో బొకారో ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఆ జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి తర్వాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఈగల్ బృందం రైలులో శింగరాయకొండ వద్ద సోదాలు చేశారు. ఒడిశా రాష్ట్రం నుంచి చెన్నైకు నాలుగు ప్యాకెట్లలో తరలిస్తున్న 6,700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిలో ఒడిశాకు చెందిన గౌరవ్ కుమార్, చౌరం లాల్‌ను నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని ఒంగోలు జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ అమ్మకాలు అత్యధిక శాతం యూనివర్సిటీలు, కళాశాలలు ఉండే ప్రాంతాలను స్థావరంగా చేసుకుని జోరుగా సాగుతున్నాయి. గంజాయి అమ్మకాలపై కళాశాలల్లో విద్యార్థులకు అవేర్‌నెస్ క్యాంపులను ప్రభుత్వం అడపా దడపా నిర్వహిస్తున్నప్పటికీ నిర్మూలించే స్థాయిలో వాటిని నిర్వహించలేదనే విమర్శలు వినవస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా ఉమ్మడి విశాఖ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో గంజాయి అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణగా నెల్లూరు నగరంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రజా కళాకారుడు, సిపిఎం కార్యకర్త పెంచలయ్యను గంజాయి మూకలు తమ వ్యాపారానికి అడ్డుతగులుతున్నాడనే కారణంతో అత్యంత దారుణంగా పట్టపగలు హత్యగావించబడిన సంఘటన పాఠకులకు విదితమే. రాష్ట్రంలో గతేడాతో పోల్చితే ఈ ఏడాది కేవలం 1.99 శాతం కేసులు తగ్గినట్లు ఈ వారంలో సిఎం నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పోలీసు అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలిస్తే అర్థమవుతోంది. డిసెంబరు 2023 నుంచి 2024 నవంబరు వరకు నార్కోటిక్స్ కేసులు 1,803 నమోదు కాగా, 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు 1,767 కేసులు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మొత్తమ్మీద కేవలం 37 కేసులు తగ్గాయి. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును నిర్మూలించినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. నార్కోటిక్స్ కేసులకు సంబంధించి 2024 డిసెంబరు నుంచి 2025 డిసెంబరు వరకు 6,139 మందిని అరెస్టు చేసి, 721 వాహనాలను సీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 19,172 అవేర్‌నెస్ క్యాంపులు, ఇందుకు బాధ్యులైన వారి నుంచి రూ.15 కోట్లు నగదు, రూ.9.1 కోట్లు విలువ చేసే ఆస్తులను అటాచ్ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. చత్తీస్‌గఢ్ నుంచి విజయవాడ మీదుగా తమిళనాడుకు జాతీయ రహదారిపై యథేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా కొనసాగుతోంది. గంజాయి రవాణా నిరాటంకంగా సాగుతున్నా.. డేగ కన్నుతో పర్యవేక్షించాల్సిన నిఘా నేత్రాలు ఆ దిశగా వేగంగా అడుగులు వేయడం లేదనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. రాజధాని నగరాల గుండా గంజాయి రవాణా సాగుతున్నా.. ఎక్కడా ఆయా వాహనాలను ఆపకుండా గంజాయి మాఫియాను రక్షిస్తున్నదెవరు? అనే అంశం ప్రజల్లో చర్చనీయాంశమైంది. గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే దానికి తాజా ఉదాహరణగా గత నెల 28న రాత్రి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరక్టరేట్ (డిఆర్ఐ) అధికారులు విజయవాడ రామవరప్పాడు రింగ్ వద్ద 1,300 కిలోల గంజాయి తరలిస్తున్న వాహనాన్ని పట్టుకోవడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

## రైల్వే టికెట్ ధరల పెంపు..
## 26 నుంచి అమల్లోకి..



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** టికెట్ ధరలను పెంచు భారతీయ రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. పెంచిన కొత్త ధరలు డిసెంబర్ 26 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. అయితే తాజాగా పెంపుతో రైల్వేశాఖకు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. అయితే పెరిగిన ఖర్చులు అనుగుణంగా, ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ. కంటే తక్కువ దూరం ప్రయాణాలకు ఛార్జీలను పెంచలేదు. అలాగే లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో కూడా ఎలాంటి మార్పు లేదు. జనరల్ క్లాస్?లో 215 కి.మీల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తే ప్రతి కిలోమీటరకు 1 పైసా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లోని నాన్-సీ, ఏసీ క్లాస్‌లో ప్రయాణిస్తే 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ క్లాస్‌లో 500 కి.మీల ప్రయాణించే వారు, ప్రస్తుతం ఉన్న ఛార్జీలకు అదనంగా మరో రూ.10 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా ఉండేందుకు సబ్‌అర్బన్ ట్రైన్ టికెట్ల ధరలను పెంచడం లేదని రైల్వే ప్రకటించింది. ఫలితంగా హైదరాబాద్, కోల్‌కతా, ముంబయి, దిల్లీలోని లోకల్ ట్రైన్స్‌లో ప్రయణించే వారిపై ఈసారి భారం పడలేదు. గత దశాబ్ద కాలంలో రైల్వే నెట్‌వర్క్, కార్యకలాపాలు గణనీయంగా విస్తరించాయని రైల్వే శాఖ అధికారి తెలిపారు. అలాగే సిబ్బందిని కూడా పెంచినట్లు తెలిపారు. '2024-2025 మొత్తం కార్యకలాపాల వ్యయం రూ.2,63,000 కోట్లకు పెరిగింది. ఇందులో మానవ వనరుల కోసం రూ.1,15,000 కోట్లు ఖర్చులు అయ్యింది. మరో రూ.60వేలు కోట్లు పెన్షన్ కింది ఖర్చు అయ్యింది. ఈ క్రమంలో ఏటా పెరుగుతున్న ఖర్చులను తట్టుకునే విధంగా కార్గో, ప్యాసింజర్ టికెట్ ధరలపై దృష్టిసారించింది' అని చెప్పారు. ఈ ఏడాదిలో రైల్వే శాఖ టికెట్ ధరలను పెంచడం ఇది రెండోసారి. జులైలో మెయిల్/ఎక్స్‌ప్రెస్? రైళ్లల్లోని నాన్-ఏసీ టికెట్? ధరలను కిలోమీటరుకు 1 పైసా, ఏసీ క్లాస్ టికెట్ ధరలను కిలోమీటరుకు 2 పైసలు పెంచింది. అంతకుముందు, 2020 జనవరి 1న ట్రైన్ టికెట్ ధరలను రైల్వే శాఖ సవరించింది. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెంచింది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఎలాంటి మార్పుల చేయలేదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున పెంచింది.

## కళలను ప్రోత్సహించడమే లక్ష్యం - జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు: మంత్రి కందుల దుర్గేశ్




**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని అమరావతి బ్రాండింగ్?ను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడం సహా తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శనను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు అమరావతిలో ఆవకాయ్ పేరిట ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. విజయవాడలోని కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అమరావతి ప్రాంతంలో ఆవకాయ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శన సహా సినిమా, సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్యం, థియేటర్, సాంస్కృతిక సంభాషణలతో ప్రోత్సహించేందుకు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు టీమ్ వర్క్స్ ఆర్ట్స్ భాగస్వామ్యంతో రాష్ట్ర టూరిజం అసోషియేషన్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పోస్టర్‌ను మంత్రి కందుల దుర్గేశ్ ఆవిష్కరించారు. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజెయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి పాల్గొన్నారు. ఆంధ్రుల సాంస్కృతికి వైభవాన్ని నిలబెట్టడం, కళలను ప్రోత్సహించడం కోసం అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు ఏటా నిర్వహిస్తామన్నారు. నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యం: పద్యం, సాహిత్యం, నృత్యం, గానం, సినిమా తదితర విభాగాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కళల గొప్పదనాన్ని తెలియజేయడం, వినూత్న విధానాలు అవలంభించడం కోసం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉచిత ఎంట్రీ ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మంత్రి కోరారు. కళాసాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టుకోవడం, భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జానపదాలు, తోలు బొమ్మలాటలు, బుర్రకథలు లాంటి కళలు కనుమరుగు అవుతున్నాయనీ, అంతరిస్తున్న పాతకాలపు నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ తరహా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

సినీ నటీనటులను ప్రోత్సహించేందుకు నంది అవార్డులను ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని దుర్గేశ్ వెల్లడించారు. ఏ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించానని దుర్గేశ్ వివరించారు. తదుపరి సమావేశంలోనూ నంది అవార్డుల విషయంపై ఓ స్పష్టత వస్తుందని మంత్రి దుర్గేశ్ తెలిపారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి దుర్గేశ్ అన్నారు. దీనికి సంబంధించి డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నాం. సినీ నిర్మాతల ప్రతిపాదనలనూ జోడించి, అందరితో పాటు చర్చించిన అనంతరం దీనిని తీసుకొస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని కొనియాడారు.

## వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాలి: రామ్మోహన్ నాయుడు




**భీమవరం, పతాకం న్యూస్:** భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం ఉండి బైపాస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుక ృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర? చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివ ృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా.. భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన బైక్ ర్యాలీ నిర్వహించారు. విస్సాకొడేరు వంతెన వద్ద నుండి ఉండి బైపాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు




**అరకులోయ, పతాకం న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం (నేషనల్ మ్యాథమెటిక్స్ డే) సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ గారి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ గా ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. కొండబాబు తదితర అధ్యాపకులు కలిసి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాస్త్రాలకు మూలం గణిత శాస్త్రమే. దీని ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించాలి అని అన్నారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. కొండబాబు మాట్లాడుతూ గణిత శాస్త్రం నిజ జీవితంలోనూ, శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఆధునిక సాంకేతికత, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో గణిత శాస్త్రం పోషిస్తున్న పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌-ఎస్ ప్రోగ్రాం అధికారులు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, బి. లచ్చన్న, ఎస్. రాజు, వి. కామేశ్వరరావు, ఎస్. అప్పారావు, ఎస్. సోంబాబు, ఎస్. దొన్ను, సి.హెచ్. వన్యపాల్, కె. సునీల్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థి విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గణితాన్ని ఇష్టంగా నేర్చుకోవాలి



**నక్కపల్లి, పతాకం న్యూస్:** ప్రతీ విద్యార్థి గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలని,అప్పుడే సరికొత్త ఆవిష్కరణలు రూపొందించే వీలుంటుందని స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ అన్నారు .సోమవారం మండలంలో 13 ఉన్నతపాఠశాలలతో పాటు గురుకులం,కే.జీ.బీ.వి పాఠశాలలు,ప్రాథమిక పాఠశాలల్లో రామానుజన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబరాన్నంటేవిధంగా గణితదినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.వేంపాడు హైస్కూల్ లో హెచ్.ఎమ్. యు.వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక మండలవిద్యాశాఖాధికారి 1 కే.నరేష్, మండలవిద్యాశాఖాధికారి2 రుత్తల నాగన్నదొర లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో ముందుగా గణితం ల్యాబ్ ను నరేష్ తో పాటు గ్రామ సర్పంచ్ యేడిద నూకరత్నం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత నమూనాలు పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి.గణితంలో రామానుజన్ చేసిన అద్భుతమైన కృషిని విద్యార్థులకు వివరించారు.ప్రతీ విద్యార్థి గణితంయొక్క ప్రాముఖ్యత తెలుసుకుని గణితంపై పట్టుసాధించాలన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రెశిడెంట్ అయినంపూడి అప్పలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి



**జీకేవీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకేవీధి దారకొండ లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి గాంధీ పేరు తోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని చిన్న గంగవరం గ్రామంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పాంగి నాగేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి కవర్ల భగవాన్ ఆధ్వర్యంలో సోమవారం నిరాశన చేపట్టారు ఈ సందఠరేగా భగవాన్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనధారమైన ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు వామపక్షలు వ్యతిరేకించిన బలవంతపు ఆమోద ముద్ర వేశారని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడంతోపాటు ఉపాధి హామీ హక్కును దెబ్బతీసే కుట్ర వస్తుంది నట్టు ఆరోపించారు. ఈ సందఠరేలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరును తొలగించడంతోపాటు ఉపాధి హామీ హక్కును దెబ్బతీసే కుట్ర వస్తుండనట్టు ఆరోపించారు.

వామపక్షాలు వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి చీమ కూడా కుట్టేటట్టుగా లేదని అన్నారు ఈ చట్టాన్ని తెలుగుదేశం, జనసేన పార్టీలు రాజ్యసభలో వ్యతిరేకించాలని కోరారు ఏదైతే కేంద్ర ప్రభుత్వం కొత్తగా బి వి జి రామ్ జి బిల్లు 2025 చట్టాన్ని రద్దు చేయాలి చట్టాన్ని రద్దుచేసి గాంధీ పేరుతోనే కొనసాగించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో తీసుకున్న నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తోంది అన్నారు వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 ఉపాధి పని దినాలు కల్పించాలని రోజు 600 రూపాయలు చొప్పున కూలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టీడీపీ నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో వారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ పాల్గొన్నారు.

# సెల్లార్‌ల ఆక్రమణలపై చర్యలకు జీవీఎంసీ శ్రీకారం?



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నగరంలో రోడ్లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ లంగ్స్'కు ప్రజల నుంచి సానుకూలస్పందన రావడంతో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మరో నిర్ణయం అమలుచేయాలని నిర్ణయించారు. వాణిజ్య ప్రాంతాల్లో వాహనాలను రోడ్లపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్‌సమస్య నిత్యక ృత్యంగా మారుతోంది. దీంతో సెల్లార్‌ల ఆక్రమణలపై చర్యలకు శ్రీకారం చుట్టాలని యోచిస్తున్నారు. వాణిజ్యభవనాల్లో సెల్లార్‌లను పార్కింగ్‌కు మాత్రమే వినియోగించేలా చూస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. త్వరలో దీనిని అమలుచేయాలని నిర్ణయించినట్టు అధికారులు చెబుతున్నారు. నగరంలోని వాణిజ్య భవనాల్లో సెల్లార్‌ను విధిగా వాహనాల పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలి. కానీ దీనికి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. సెల్లార్‌లలో కూడా దుకాణాలు, గోడౌన్‌లు, కార్యాలయాలు, సంస్థల్లో పనిచేసే సిబ్బందికి రెస్ట్‌రూమ్‌లు ఏర్పాటుచేస్తున్నారు. దీంతో సెల్లార్‌లో పార్కింగ్‌కు అవకాశం లేక ఆయా భవనాల్లోని దుకాణాలు, కార్యాలయాలు, ఇతర పనులమీద వచ్చేవారు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తునానరు. ఈ నేపథ్యంలో ఆ మార్గంలో వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారడంతోపాటు తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ముఖ్యంగా ద్వారకానగర్, డాబాగార్డెన్స్, జగదాంబ జంక్షన్, ఆశీల్‌మెట్ట వంటి ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఒకరినిచూసి మరొకరు అన్నట్టు సెల్లార్‌లను వాణిజ్య అవసరాలకు వినియోగించుకోవడం సాధారణ విషయంగా మారిపోయింది. ఆయా ప్రాంతాల్లో వస్త్రదుకాణాలు ఎక్కువగా ఉండడంతో నిత్యం జనసమ్మర్థం ఉంటుంది. దుకాణాల్లో షాపింగ్‌చేసేందుకు వచ్చేవారికి పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్లపైన, దుకాణాల ముందు వాహనాలను నిలిపివేస్తున్నారు. పండుగ సమయాలు, ప్రత్యేక సీజన్లలో వాణిజ్య, మార్కెట్ ప్రాంతాల్లో రోడ్లపై నుంచి వాహనాలు రాకపోకలు సాగించడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై నగరవాసులతోపాటు దుకాణాల్లో షాపింగ్ వెళ్లేవారి నుంచి పోలీస్, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతుంటాయి. అయినా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి. సంక్రాంతి సీజన్ ప్రారంభం కావడంతో వస్త్రదుకాణాలకు జనం తాకిడి పెరిగింది. పండుగ సమీపించే కొద్దీ ఇది మరింత ఎక్కువవుతుంది. ఈ నేపథ్యంలో వస్త్రదుకాణాలు ఎక్కువగా ఉన్న డాబాగార్డెన్స్, ద్వారకానగర్, జగదాంబ ప్రాంతాల్లో ముందుగా సెల్లార్ల ఆక్రమణలు తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ భావిస్తున్నారు. ఆ ప్రాంతాల్లోని వస్త్ర దుకాణాలతోపాటు ఇతర వాణిజ్య భవనాల్లో సెల్లార్లను కేవలం పార్కింగ్‌కు మాత్రమే వినియోగించేలా చూడాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సెల్లార్ల ఆక్రమణల తొలగింపు ప్రక్రియను కూడా 'ఆపరేషన్ లంగ్స్' మాదిరిగానే చేపట్టాలని నిర?యించారు. దీనికోసం కార్యాచరణ సిద్ధమైందని, త్వరలోనే కార్యక్రమానికి శ్రీకారం చుడతారని అధికారులు చెబుతున్నారు.

# వైజానిక పోటీల్లో సాత్విక్‌ను ద్వితీయ స్థానం



**మల్కాపురం, పతాకం న్యూస్:** విశాఖపట్నం జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీలలో యారాడ, జిల్లా ప్రభుత్వ పరిషత్ ఉన్నతపాఠశాల 9వ తరగతి విద్యార్థి వి. సాత్విక్ ద్వితీయ స్థానం సాధించాడు. ఈ పోటీలలో వ్యక్తిగత విభాగంలో "ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్" అనే ప్రాజెక్టును ప్రదర్శించి ఈ విజయాన్ని అందుకున్నాడు. ఈ ప్రాజెక్టు యారాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యస్. మోహన్ కుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించారు. ఈ విజయం ద్వారా 23న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు విశాఖపట్నం జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందఠరేగా ఉపాధ్యాయులు,గ్రామస్థులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి మంగ హర్షం వ్యక్తం చేశారు. యారాడ గ్రామం నుండి ఒక బాల శాస్త్రవేత్త అవతరించాడని ప్రశంసించారు. అబ్దుల్ కలామ్ సైన్స్ క్లబ్ పేరును సార్థకత చేసినందుకు గాను ఉపాధ్యాయుడు యస్. మోహన్ కుమార్, విద్యార్థి వి. సాత్విక్‌లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నట్టి అప్పారావు అభినందించారు.

# బల్క్‌డ్రగ్ ఉద్యమానికి తెర
## రాజయ్యపేటలో ధర్నా శిబిరం ఎత్తివేత



**నక్కపల్లి, పతాకం న్యూస్:** బల్క్‌డ్రగ్ పార్కు వద్దంటూ మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా రెండు నెలలకుపైగా నిర్వహించిన ఉద్యమానికి, ధర్నా శిబిరానికి మత్స్యకారులు తెరదించారు. జిల్లా పర్యటకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడును కలిసిన అనంతరం మత్స్యకార నేతలు హోం మంత్రి అనితతో సమావేశం అయ్యారు. దీంతో రాజయ్యపేటలో మత్స్యకారులు, స్థానికులతో సమావేశం నిర్వహించారు. సీఎం, హోం మంత్రి ఇచ్చిన హామీలను వారికి తెలియజేశారు. అందరూ ఆమోదం తెలపడంతో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనను విరమించుకుంటున్నట్టు ప్రకటించారు. బల్‌డ్రగ్ పార్కు వద్దంటూ మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా సెప్టెంబరు రెండో వారం నుంచి మత్స్యకారులు శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆందోళన చేస్తున్నారు. సుమారు నెల రోజులు అవుతున్నా.. అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో అక్టోబరు 12వ తేదీన రాజయ్యపేట శిబిరం నుంచి నక్కపల్లి వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా వాహనాలు ఆగిపోయాయి. పోలీసు అధికారులు వచ్చి నచ్చజెప్పినా ససేమిరా అన్నారు. బల్క్‌డ్రగ్ పార్కు అనుమతులను రద్దు చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో కలెక్టర్ విజయక ృష?న్, ఎస్పీ తుహిన్ సిన్హా వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. త్వరలో రాజయ్యపేట వచ్చి మత్స్యకారులందరితో సమావేశమై మాట్లాడతామని చెప్పడంతోఓ మత్స్యకారులు ఆందోళన విరమించారు. మరుసటి రోజు నుంచి రాజయ్యపేటలో భారీ స్థాయిలో పోలీసు బలగాలను మోహరించారు. హోం మంత్రి అనిత సూచనల మేరకు గత నెల చివరిలో ధర్నాను తాత్కాలికంగా విరమించారు.

# జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 99 వినతులు: మేయర్ పీలా



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 99 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 99 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 13, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 12, 5వ జోన్ కు 06, 6వ జోనుకు 10, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ & అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 42, ఇంజినీరింగు విభాగమునకు 22, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 07 కలిపి మొత్తంగా 99 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డీసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం,ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు,బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కవితా తరంగాలు



**గోపాలపట్నం, పతాకం న్యూస్:** స్థానిక ఎస్ కె వి టి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో గోదావరి కవితా తరంగాలు కార్యక్రమం నిర్వహించారు. కవి, రచయిత బుర్రి కుమార్ రాజు పాల్గొని కవితా గానం చేశారు. విశ్వ సాహితీ కళా వేదిక అధ్యక్షురాలు కొల్లి రమా వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ శతాధిక కవి, మాస్ట్రో గజల్ శ్రీనివాస్ , విశ్వ సాహితీ రథ సారథులు రంగిశెట్టి రమేష్, మహమ్మద్ రఫీ, జంధ్యాల శరత్ బాబు, పరిమి సత్యమూర్తి, దుబ్బ భాస్కర్ రావు, తురగా సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి, రచయిత, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు కు పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం




**గాజువాక, పతాకం న్యూస్:** దువ్వాడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో అభివృద్ధి కి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు అన్నారు. స్పందన చేయూత ఫౌండేషన్, ఇండియన్ ఆప్టికల్స్,దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ సారథ్యంలో నాలుగవ నెంబర్ ప్లాట్ఫారం వైపు ప్రయాణికులు కూర్చునేందుకు ఏర్పాటుచేసిన బెంచీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సదుపాయాలు కల్పించడంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. రైల్వేకు సంబంధించిన సమస్యలపై త్వరలోనే డిఆర్ఎం, స్థానిక ఎంపీలను కలిసి వినతులు సమర్పిస్తానని అన్నారు. ఈ సందర్భంగా బెంచీలు ఏర్పాటుచేసిన ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో స్పందన చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు ఈ. బుచ్చిరాజు,ఎం ఎస్ ఎన్ మూర్తి,ఈ. సీతారామరాజు, ఇండియన్ ఆప్టికల్స్ ప్రతినిధి ఇలియాస్, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే. ఈశ్వర్, వి.జాషువా, బీ.కామేశ్వరరావు, పీకే ఎం లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఎస్ఐ పాపి నాయుడుకు ఘన సన్మానం



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** అరకులోయ సర్కిల్, డుంబ్రిగుడ మండల సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎస్ఐ పాపి నాయుడుకు డుంబ్రిగుడ పోలీస్ స్టేషన్‌లో ఘన సన్మానం జరిగింది. పోలీసు సిబ్బందితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, దుస్సాలు వేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అరకు లోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన మండల ప్రజా ప్రతినిధులు, పాపి నాయుడు మండల ప్రజలతో మమేకంగా ఉంటూ శాంతిభద్రతలను అంతరాయం లేకుండా నిర్వహించారని, అతి తక్కువ కాలంలోనే బదిలీ కావడం బాధాకరమని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే సమర్థుడిగా పాపి నాయుడు పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ సురేష్‌ను కూడా ప్రజా ప్రతినిధులు అభినందించారు. గిరిజన సమస్యల పరిష్కారంపై ద ృష్టి పెట్టి, ప్రజలతో మమేకంగా వ్యవహరించాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ అరకు పార్లమెంట్ కార్యదర్శి ఎం. స్వామి, మాజీ ఎంపీపీ కే. దన్నేరావు, దేశం పార్టీ నాయకులు రవి, భాస్కరరావు, అరకు లోయ, డుంబ్రిగుడ మండలాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మిస్తే.. సస్యశ్యామలమే!



**విజయనగరం, పతాకం న్యూస్:** విజయనగరం జిల్లా దుగ్గేరు ఏజెన్సీ ప్రాంతంలో కీలకమైన సురాపాడు ఆనకట్ట స్థానంలో మినీ రిజర్వాయర్ నిర్మించాలనే రైతుల డిమాండ్ నెరవేరడం లేదు. దశాబ్దాలు గడుస్తున్నా వారి ఆశలు ఫలించడం లేదు. దీనిపై వారు గత కొన్నాళ్లుగా పోరాటం చేస్తున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో ఏటా వరుణుడిపై ఆధారపడి సాగు చేసుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపైనే ఆ ప్రాంత రైతులు ఆశలు పెట్టుకున్నారు. దుగ్గేరుకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో సురాపాడు వద్ద అడారి గెడ్డపై 1954లో ఆనకట్టను నిర్మించారు. దీని ద్వారా దుగ్గేరు, మూలవలస, పనసభద్ర, ఎర్రసామంతవలస, చిమిడివలస, అడారు, బొడ్డుసామంతవలస, మార్కొండపుట్టి, జగ్గుదొరవలస, పెదవూటగెడ్డ గ్రామాల్లో 1,875 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే కాలక్రమంలో సాగు విస్తీరం పెరిగింది. ప్రస్తుతం మూడు వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, అరటి, పామాయిల్ తదితర వాటిని పండిస్తున్నారు. ఆనకట్ట నుంచి సరఫరా అయ్యే నీరు పంటలకు చాలడం లేదు. దీంతో ఏటా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు ఆనకట్ట నిర్వహణను పట్టించుకునే వారే కరువయ్యారు. ఇందుకవసరమైన నిధులు కూడా మంజూరు కావడం లేదు. దీంతో కాలువలో మధ్యలో నిర్మించిన కల్వర్టులు, కానాలు, మినీవంతెనలు శి?థిలావస్థకు చేరుకున్నాయి. 2014 – 2019 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం సురాపాడు ఆనకట్ట పరిధిలో కాలువలు, డ్రాపుల మరమ్మతులు, సిల్టు తొలగింపు పనులకు నీరు–చెట్టు పథకం కింద కోటి రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో కొంతవరకు పనులు జరిగాయి. అయితే ఆనకట్ట కాలువ పరిధి మొత్తం అటవీ, ప్రాంతంలో ఉండడం వల్ల భారీవర్షాలకు అనేక చోట్ల గండ్లు పడ్డాయి. కాలువ కూడా మరమ్మతులకు గురైంది. కానాలు, డ్రాపులు ఎక్కడక్కడ పాడై కాలువ కింద భూములకు సాగునీరందడం లేదు. ఇదిలావుండగా ఆనకట్టలో హెడ్‌స్లూయిస్‌తో పాటు కాలువ మొత్తం తుప్పలు, డొంకలతో మూసుకుపోయింది. కాలువ మధ్యలో నిర్మించిన చిన్న, పెద్దకానాలు మరమ్మతులకు గురవగా.. సాగునీరు వ ృథాగా పోతోంది. సురాపాడులో ఎనిమిది గ్రామాల్లోని పెరిగిన ఆయకట్టుకు సంపూర్ణంగా సాగునీరందాలంటే నిధులు మంజూరు చేసి ఆనకట్టను మినీ రిజర్వాయర్‌గా మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ‘చదవడం మాకు ఇష్టం’ కార్యక్రమం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ‘చదవడం మాకు ఇష్టం’ కార్యక్రమం నిర్వహించారు. గతవారం పుస్తక సమీక్షకు సంబంధించిన సూచనల మేరకు విద్యార్థులు సమీక్షలు రాసుకొని రావడంతో, గ్రంథాలయ అధికారిణి పి. దమయంతి వారిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌తో పాటు నీతి కథల పుస్తకాలు చదివించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ప్రభాకర్ ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ధ్యానం లాభాలు, అలాగే ప్రపంచ బాస్కెట్ బాల్ దినోత్సవం సందర్భంగా క్రీడ వివరాలు తెలియజేశారు. చివర్లో నిర్వహించిన ఆటలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని చూసిన తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## స్పీకర్ అయ్యన్నను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టీడీపీ నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం వారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ పాల్గొన్నారు.

# జాగృతి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యువ పారిశ్రామికవేత్తల సదస్సు



సబ్బవరం, పతాకం న్యూస్: “రాష్ట్ర స్థాయి యువ పారిశ్రామికవేత్తల సదస్సు” (వైఈ సదస్సు–2025–26)ను సబ్బవరం జాగృతి సంస్థ ఆవరణలో జోనల్ డైరెక్టర్ డాక్టర్. యన్.నాగేశ్వరరావు – సివైడిఏ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ముఖ్య అతిథిలుగా ప్యానెల్ బోర్డు సభ్యులుగా విచ్చేసిన, జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత, చైర్మన్ గీతా శ్రీకాంత్ పౌండేషన్ డాక్టర్ వై.గీత శ్రీకాంత్, సోషల్ ఎంటర్ప్రెనర్ బి.నరేష్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ పి.ఆర్. ఎన్.ఆర్.బి. డాక్టర్ వెంకట సీతబాబు, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే. శ్రీకాంత్, యమ్.సరస్వతి – సబల ఆర్గనైజేషన్, ఎస్వీడీఎస్ కే.జోగినాయుడు, సబ్బవరం గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ విచ్చేశారు. తదనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారితో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వ్యవస్థాపకుల సదస్సుకు వివిధ జిల్లాల నుండి వివిధ రంగాలకు చెందిన 130 మంది పాల్గొన్నారు. వ్యవస్థాపకుల వారి వ్యాపార ఆలోచనలను పి.పి.టి. ద్వారా పానెల్ బోర్డు వారికి తెలియజేశారు. వ్యవస్థాపకులు తెలియజేసిన విలువైన వ్యాపార ఆలోచనలను, వారితో చర్చించి వారికి స్కోరింగ్ ద్వారా అన్ని రంగాల వ్యాపార ఆలోచనలు నుండి 20 మంది వ్యవస్థాపకులను సెలెక్ట్ చేసి వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సదస్సులో ఎంపిక అయినవారు జాతీయ సదస్సుకు అర్హులని తెలియజేశారు. ఈ యువ వ్యవస్థాపకుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించి, కొత్త సంస్థలను ప్రోత్సహిస్తున్న సివైడిఏ – జోనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.నాగేశ్వరరావుని పానెల్ బోర్డు వారు ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వహణ అధికారిగా సివైడిఏ నుండి డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, జాగృతి సంస్థ సీఈఓ కే.ఎల్.ఎన్ మౌక్తికకి అందరూ ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి వివిధ సంస్థల అధికారులు, సబ్బవరం గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్, వివిధ జిల్లాల నుండి వ్యవస్థాపకులు సివైడిఏ నుండి డాక్టర్ ఎన్.నాగే శ్వరరావు, డాక్టర్ వెంకట సీతబాబు, లక్ష్మీనారాయణ , జాగృతి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం



**బొండపల్లి, పతాకం న్యూస్:** గ్రామాల్లో అభివ ృద్ధి సాధించేలా సమన్వయంతో క ృషి చేసేందుకు ప్రతిఒక్కరూ పనిచేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులు పిలుపునిచ్చారు. మండలంలోని కనిమెరక గ్రామ సమీపాన టీడీపీ మండల అధ్యక్షుడు రాపాక అచ్చంనాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం టీడీపీ అధికారం చేపట్టినప్పటికీ ఆర్థిక ఆసరా కానరాకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయలేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పటిష్టపరిచేలా క్షేత్రస్థాయి కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్‌కుమార్, మరువాడ, గొట్లాం క్లస్టర్ కోఆర్డినేటర్లు డోకుల శ్రీను, నంబూరి రాజేష్, గజపతినగరం, గంట్యాడ, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, బొండపల్లి భాస్కర్‌నాయుడు, చప్పా చంద్రశేఖర్‌లతోపాటు బోడసింగిపేట, సీటీపల్లి, రయింద్రం, బి.రాజేరు సర్పంచ్‌లు మీసాల జానకిరావు, నడుపూరి భాస్కర్‌నాయుడు, ముదునూరి శ్రీనివాసరాజు, ఈదుబిల్లి క ృష్ణ పాల్గొన్నారు.

## బాక్సైట్ తీస్తే ఉపేక్షించేది లేదు: నవభారత్



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలు 2006లో మొదలు పెడతాము అని ఇటీవల వచ్చిన వార్త కథనాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ స్టేట్ చైర్మన్ రీమల నవ భారత్ స్పందించారు. ఈ సందర్భంగా చింతపల్లి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన అడవి ప్రాంతంలో వేలకోట్ల రూపాయలు విలువ చేసే ఖనిజ సంపద, బాక్సైటు నిక్షేపాలను తవ్వించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అడవిలో ఉన్న బాక్సైటు తీస్తే పదివేల హెక్టర్ల కు పైగా కాఫీ సర్వనాశనం అవుతుందని ఆ విధంగా గిరిజన ప్రజలకు మనుగడ మాయమైపోయే అవకాశం ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాక్సైటు తీస్తే సీలేరు, తాండవ ఇలా 19 రకాల సహజ నదులు ఎండిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. బాక్సైటు ఉన్న ప్రతి చోట నీళ్ల నిలువ చేసే సహజ గుణం బాక్సైటుకి ఉన్నదని తెలియజేశారు. అటువంటి బాక్సైటు తీస్తే కొండ జలదారులు ఆరిపోయి ఆదివాసి గిరిజన ప్రజలు అలాగే మైదాన ప్రాంతాల్లో జీవించే ప్రజలకు త్రాగే నీరు దొరకక తీవ్రంగా ఇబ్బందులకు గురవుతారని ప్రజల తరపున ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2006లో బాక్సైటు తీస్తాము అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోమరో అల్లూరి సీతారామరాజు ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## దానిరంగిని” లో మంచినీరు కొరత తీవ్రం



**అరకులోయ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని మాడగడ పంచాయతీ పరిధిలోని దానిరంగిని గ్రామంలో చాలా కాలంగా మంచినీరు కొరత తీవ్ర సమస్యగా మారింది. వేసవి కాలంలో నీటి ఎద్దడి వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సీపీఎం పార్టీ మాడగడ పంచాయతీ నాయకులు సమర్ది సత్యారావు, తాంగుల దామోదర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులకు డిమాండ్ చేశారు.గ్రామంలో ఇప్పటికే బోరు వేయబడినప్పటికీ, అది చాలా రోజులుగా పనిచేయడం లేదని, మంచినీరు సరఫరా తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం వేసవిలో నీటి కొరత వల్ల జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నామని గ్రామస్తులు వాపోయారు.గ్రామస్తులు త్వరలోనే మంచినీరు సమస్య పరిష్కారం కావాలని, లేకపోతే మరిన్ని ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## వరి నూర్పిడి యంత్రాల తరలింపులో జాగ్రత్తలు తప్పనిసరి.. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదమే!



**పాలకొండ, పతాకం న్యూస్:** జిల్లాలో ఇప్పుడిప్పుడే వరి నూర్పుడి యంత్రాల వినియోగం పెరుగుతోంది. కూలీల కొరత వేధిస్తున్న నేపథ్యంలో రైతులు యాంత్రీకరణ వైపు అడుగులు వేస్తున్నారు. వరి నూర్పులతో పని సులువైనా.. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. 2024లో పాలకొండ మండలంలో వరి నూర్పుడి యంత్రాన్ని పొలం గట్లుపై నుంచి దించే క్రమంలో అది తిరగబడింది. దానిపై కూర్చొన్న వ్యక్తి మ ృత్యువాత పడ్డాడు. గత ఏడాది వీరఘట్టం మండలంలో రోడ్డు బాగోలేక వరి నూర్పుడి యంత్రం బోల్తా పడింది. దీంతో వ్యవసాయ మహిళా కూలీ మరణించింది. ఇటువంటి ఘటనలు తరచూ సంభవిస్తున్న నేపథ్యంలో పంట నూర్పుడి యంత్రాన్ని పొలానికి తరలించే క్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఈనెలతో పాటు, జనవరిలో వరి నూర్పులు అధికంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో యంత్రంతో పాటు పొలంలోకి వెళ్లేటప్పుడు డ్రైవర్లు కూడా దారి సరిగ్గా ఉందో లేదో చూసుకోవాలి. ఒకేసారి ఎత్తయిన గట్టు నుంచి వాహనం దించకుండా చూడాలి. రహదారికి ఆనుకుని పంట పొలాల్లో వేలాడుతుండే విద్యుత్ తీగలను గమనించాలి. యంత్రాలపై వ్యవసాయ కూలీలు కూర్చోరాదు. యంత్రానికి దూరంగా ఉండడం మంచిది. వరి కోత యంత్రంలోకి వరి పనాలను వేసేటప్పుడు పూర్తిస్థాయిలో చేయి పెట్టరాదని పాలకొండ మండల వ్యవసాయ శాఖాధికారి ప్రసాదరావు సూచించారు. రైతులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ పనులు పూర్తి చేయాలన్నారు.

## కాలుష్యంపై పీసీబీ ఫోకస్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నగరంలో గాలినాణ్యత క్షీణించడం, కాలుష్య తీవ్రత పెరగడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఇందుకు కలెక్టర్ నేత ృత్వంలో ప్రత్యేకించి టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించింది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో తనిఖీలు చేశారు. కాలుష్య నియంత్రణ నిబంధనల అమల్లో అన్ని సంస్థలు ఉల్లంఘనలకు పాల్పడ్డాయి. విశాఖపట్నం, గంగవరం పోర్టులు, ఆర్సెల్లార్‌మిట్టల్ స్టీల్, ఆర్‌సీఎల్, హిందూజా, కోరమాండల్ ఇంటర్నేషనల్, వైజాగ్ జనరల్ కార్గో బెర్త్, హెచ్‌పీసీఎల్‌లో ప్రమాణాలు పాటించడంలేదని తనిఖీలలో తేలింది. పోర్టులు, కోరమాండల్, ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌లో స్టాకు యార్డుల నిర్వహణలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు గుర్తించారు. యార్డులపై అరకొరగా టార్పాలిన్లు కప్పడంతో ధూళి గాలిలోకి కలుస్తోంది. కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ శంకర్‌నాయక్, ఎస్‌ఈ రామారావునాయుడు, ఈఈలు పీవీ ముకుందరావు, పి.శ్రీనివాసరావు, అధికారులు బుచ్చిబాబు, వీరేంద్రతోసహా మొత్తం ఆరు బ ృందాలగా విడిపోయి తనిఖీలు చేపట్టారు. విశాఖ పోర్టులో బొగ్గునిల్వల కోసం నిర్మించిన షెడ్లలలో ఎరువులు నిల్వచేశారు. ఎక్కడికక్కడ ధూళి రేగి తీవ్రమైన కాలుష్యం వెలువడుతోంది. రోడ్లపై స్ప్రింకర్లతో నీటిని వెదజల్లుతున్నా యార్డుల నిర్వహణ లోపభూష్టంగా ఉందని తనిఖీలలో గుర్తించారు. వేదాంత కార్గోలో యార్డులపై టార్పాలిన్లులేవు. వాహనాల నుంచి బొగ్గు, ఇతర సరుకు అన్‌లోడ్ తరువాత కూడా ధూళి రావడంతో గాలిలో నాణ్యత ప్రమాణాలు పడిపోతున్నాయి. కోరమాండల్‌లో జిప్సమ్ గుట్టలు ఎక్కువగా పేరుకుపోవడంతో పాటు వాటిపై టార్పాలిన్లు సరిగ్గా కప్పలేదు. ఆర్సెల్లార్‌మిట్టల్ స్టీల్‌లో ధూళి తీవ్రత ఎక్కువగా ఉంది. విచిత్రంగా కంపెనీ సొంతంగా ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ యాంబియంట్ ఎయిర్‌క్వాలిటీ మిషన్లలో తక్కువగా ధూళి కణాల నమోదును చూపిస్తుండడంతో అధికారులకు అనుమానం వచ్చింది. షీలానగర్ నుంచి పోర్టుకు వచ్చే రోడ్డు పక్కన భారీగా చెత్తకు నిప్పుపెట్టడంతో ఈ ప్రాంతమంతా పొగకమ్మేసింది. ఆర్‌సీఎల్‌లో ధూళి తీవ్రత అధికంగా ఉందని గుర్తించారు. హిందూజా పవర్ కార్పొరేషన్‌లో ధూళి నియంత్రణకు అనువుగా చర్యలు తీసుకోడంలేదని తనిఖీలలో తేలింది. కాగా ఆయా కంపెనీల్లో ఉల్లంఘనలపై ఒకటిరెండు రోజుల్లో నోటీసులు జారీచేయాలని పీసీబీ నిర?యించింది. ఆ తరువాత వారం రోజుల్లో పరిస్థితులు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోకపోతే సంస్థలకు పర్యావరణ పరిహారం చెల్లించాలని నోటీసులు ఇస్తామని పీసీబీ ఈఈ ముకుందరావు తెలిపారు.

## 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



**అమరావతి, పతాకం న్యూస్:** ఖరీఫ్ 2025-26 సీజన్‌లో నేటివరకు జిల్లాలో 360 రైతు సేవా కేంద్రాల ద్వారా 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 41,275 మంది రైతుల నుంచి సేకరించామని పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ జిల్లా మేనేజరు బి.శాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రూ.401కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు. జేసీ ఆదేశాల మేరకు నేటివరకు 163 రైస్ మిల్లర్ల నుంచి రూ.220కోట్లు విలువైన బ్యాంకు గ్యారంటీలను సేకరించామని తెలిపారు. ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉండి రైస్ మిల్లులు తక్కువగా ఉన్న మండలాల్లో ఆర్‌ఎస్‌కేలను పక్క మండలాల రైస్ మిల్లులకు ట్యాగ్ చేయడం ద్వారా రైతుల ధాన్యం తరలింపునకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. లక్ష్యానికి తగ్గ బ్యాంకు గ్యారంటీలు సమర్పించని రైస్ మిల్లులకు, అలాగే రైతుల నుంచి అదనపు కేజీలు డిమాండ్ చేస్తున్న రైస్ మిల్లర్లకు జాయింట్ కలెక్టర్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. సంతకవిటి మండలంలో ఎంఏవోలు సమర్పించిన నివేదిక ప్రకారం ప్రస్తుతం సంవత్సరం మండలంలో 21,361 ఎకరాల విస్తీర్ణంలో ఈ-క్రాప్ నమోదు చేశామని, ఈ సంవత్సరం ప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియ తీసివేయడం వల్ల కొందరు రైతులు ఈ-క్రాప్ నమోదు కాలేదని అపోహలకు లోనవుతున్నారన్నారు. రీ సర్వే ప్రక్రియ కారణంగా గ్రామాల్లో ఈ-క్రాప్ చేసినప్పటికీ కొందరు రైతులు ఆధార్ వివరాలు మ్యాచ్ కాకపోవడంతో వారి వివరాలు తాత్కాలికంగా కనబడడం లేదని ఆమె స్పష్టం చేశారు. రైతులకు ధాన్య కొనుగోలు, ఈ-క్రాప్ ప్రక్రియలో ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం లేదని, జిల్లా యంత్రాంగం రైతుల ప్రయోజనాలను ద ృష్టిలో ఉంచుకుని అన్ని చర్యలు సకాలంలో చేపడుతూ నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే గిరిజనుల అభివృద్ధి



**కర్నూలు, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే గిరిజనుల అభివ ృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అన్నారు. కర్నూలు నగరంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో జిల్లా గిరిజన శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పత్తికొండ, కోడుమూరు, నందికొట్కూరు ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, గిత్తా జయసూర్య హాజరయ్యారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 16 సంక్షేమ పథకాలు రద్దు చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సాధికారిత అధికారి సురేష్, టీఎసఎఫ్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు అక్కులప్ప నాయక్, రాగిరి చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విషు? నాయక్, నాయకులు రవీంద్ర నాయక్, కైలాష్ నాయక్, జేమ్స్, యోగేష్, రమణ, తెలుగు యువత గోపినాథ్, రామరాజు, వెంకటేశులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం వద్ద ఏవియేషన్ హబ్..
## రూ. 1000 కోట్ల విలువైన భూమినిచ్చిన అదితి గజపతిరాజు



**విజయనగరం, పతాకం న్యూస్:** ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే విజయనగరం పూసపాటి రాజవంశం మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కోసం సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమిని విరాళంగా ఇచ్చి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్ ట్రస్టుకు చెందిన 136.63 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టుకు కేటాయించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో, పౌర విమానయాన రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ప్రపంచస్థాయి ఏవియేషన్ యూనివర్సిటీల బ్రాంచులను ఇక్కడ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ బృహత్కార్యానికి మాన్సాస్ ట్రస్ట్ తరఫున విజయనగరం ఎమ్మెల్యే, పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామి అయ్యేందుకు జీఎంఆర్ సంస్థ ముందుకొచ్చింది. పూసపాటి రాజవంశానికి పౌర విమానయానంతో ప్రత్యేక అనుబంధం ఉంది. అప్పట్లోనే వారికి సొంత విమానాలు, విమానాశ్రయాలు ఉండేవని చెబుతారు. అశోక్ గజపతిరాజు కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. అదితి గజపతిరాజు మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ చదవాలనే ఆకాంక్షతో మా తాతగారు ఎన్నో విద్యాసంస్థలను స్థాపించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో ఏవియేషన్ ఎడ్యుసిటీకి భూములు ఇస్తున్నాం. మా పూర్వీకుల పేరుతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.

# కలవరపెడుతున్న రోడ్డు ప్రమాదాలు
## అత్యధికంగా మృతులు అన్నమయ్య జిల్లాలోనే!



**అమరావతి, పతాకం న్యూస్:** రోడ్డుపై వెళ్లేటప్పుడు ప్రతిఒక్కరూ అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ఒక్కోసారి మనం ఎంత జాగ్రత్తగా ఉన్న ఎదుటివారు నిర్లక్ష్యంగా ఉంటే భారీ నష్టం తప్పదు. కొన్నిసార్లు పని మీద బయటకి వెళ్లిన వ్యక్తి ఇంటికి క్షేమంగా తిరిగి వస్తాడని చెప్పలేని సందర్భాలు చోటు చేసుకుంటాయి. మరోవైపు రోడ్డుభద్రతా నియమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అవగాహన కల్పించినప్పటికీ కొందరు వాటిని పెడ చెవిన పెడుతుంటారు. ఫలితంగా నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు అంగవైకల్యం పాలవుతుండటం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశంగా తయారైంది. తాజాగా అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో నిలిచాయి. ఇటీవల అమరావతిలో కలెక్టర్ల సదస్సు జరిగింది. ఇందులో నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాల పైనా ప్రత్యేక చర్చ నడిచింది. ఈ సందర్భంగా రవాణా శాఖ విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే జిల్లా ముందు వరుస వాటిలో ఒకటిగా నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ మృతుల శాతం అధికంగా ఉన్న 5 జిల్లాల్లో అన్నమయ్య కూడా ఒకటి కావడం కలవర పెడుతోంది. అతివేగం, రోడ్లపై భద్రతా లోపాలు, ప్రమాదానంతరం వైద్యం ఆలస్యం వంటివి ఇందుకు కారణాలని నిపుణులు చెప్తున్నారు. రోడ్డు భద్రతపై మరింత దృష్టి సారించి బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, వేగ నియంత్రణ, హెల్మెట్- సీట్‌బెల్ట్ అమలు, అత్యవసర వైద్య సేవల బలోపేతం అవసరమని గుర్తించారు. ప్రజలు కూడా రహదారి నియమాలు పాటించి జాగ్రత్తగా ప్రయాణించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. కడప- రేణిగుంట, కడప- పీలేరు, రాయచోటి- మదనపల్లె, మదనపల్లె పరిసరాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాల ప్రమాద మృతుల్లో 53 శాతం స్వీయ డ్రైవింగ్ వాహనద ారులే ఉంటున్నారు. వాహనాల వారీగా పరిశీలిస్తే 2024, 2025(అక్టోబరు వరకు) జరిగిన ప్రమాదాల్లో ద్విచక్ర, కార్లలో మృతులు ఎక్కువగా ఉన్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, రాత్రి వేళల్లో జాగ్రత్తలు పాటించకపోవడమే ఈ ప్రమాదాలకు కారణంగా తెలుస్తోంది.

కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) జాతీయ స్థాయిలో ఈ ఏడాది జరిగిన ప్రమాదాల తీరుతెన్నులను పరిశీలించి టాప్ 100 జిల్లాలను గుర్తించగా నెల్లూరు జిల్లా 75వ స్థానంలో ఉంది. ఇంక రాష్ట్రంలో పరిశీలిస్తే జిల్లాలో ఎక్కువ మంది మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న 5 జిల్లాల్లో ఒకటైన నెల్లూరు జిల్లాలో రాష్ట్ర సగటు కన్నా ఎక్కువగా చోటు చేసుకున్నాయని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రహదారి భద్రతా మండలి సమావేశంలో ఇటీవల వెల్లడైంది. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారులపై 42 శాతం ప్రమాదాలు జరిగితే జిల్లాలోనే 50 శాతం వరకు ఉన్నాయి. 2 ఏళ్లలో 1588 సంఘటనలు పరిశీలిస్తే మృతుల్లో 42 శాతం మంది ఇక్కడి వారే ఉండడం దురదృష్టకరం.

# ఓట్ చోరీపై బహిరంగ చర్చకు రావాలి



**తిరుపతి, పతాకం న్యూస్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో వైసీపీ నేతలే ఓటు చోరులని, ఈ విషయంలో దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. తిరుపతిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతోపాటు టీడీపీ, జనసేన జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధాని మోదీని ఓట్ చోర్ అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ, సోనియా, ఇప్పటి రాహుల్ గాంధీ వరకు ఓట్ చోరీ రాజకీయాలే చేశారని, చేస్తున్నారని విమర్శించారు. విదేశీయులను తీసుకువచ్చి ఓటర్లుగా చేర్చి గెలుస్తూ వచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ ఓట్ చోర్ రాజకీయాలు చేసిందన్నారు. జిల్లాలో 40 వేలమంది దొంగ ఓటర్లను చేర్పించి గత ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపఖ్యాతిపాలు చేస్తున్నాయన్నారు. వలసదారులు దేశంలో ప్రధాని, ముఖ్యమంత్రుల ఎన్నికను ప్రభావితం స్థాయిలో ఉన్నారన్నారు. సోనియా దేశ పౌరసత్వం లేకుండానే ఓట్ వేయలేదా అని నిలదీశారు. నరసింహయాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా రాజకీయాలు చేసిందని, తీరు మార్చుకోకపోతే రాష్ట్రంలో వైసీపీకి పట్టినగతే పడుతుందన్నారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్ మీద పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఓటమిని జీర్ణించుకోలేక ఓట్ చోరీ అంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మ?ధుసూదన్, ప్యానలిస్ట్ గాలి పుష్పలత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేషబాబు, ఉపాధ్యక్షులు అనూషా రామకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మన్యంలోని పర్యాటక ప్రాంతాలు కిటకిట



**అరకు, పతాకం న్యూస్:** మమన్యంలోని పర్యాటక ప్రాంతాలు కిటకిటలాడాయి. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడం, మంచు దట్టంగా కురుస్తుండడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. దీంతో అన్ని పర్యాటక కేంద్రాల్లో సందడి నెలకొంది. అనంతగిరి మండలంలో బొర్రా గుహలు మొదలుకుని చింతపల్లి మండలం లంబసింగి వరకు పర్యాటకుల కోలాహలం కనిపించింది. అనంతగిరి మండలంలో బొర్రా గుహలు, కటికి, తాడిగుడ జలపాతాలు, అరకులోయ మండలంలో మాడగడ మేఘాల కొండ, గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవనం, గిరి గ్రామదర్శిని, ఆయా ప్రాంతాల్లోని వలిసెలు పూల తోటలు, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి గెడ్డ, పాడేరు మండలంలో మోదాపల్లి కాఫీ తోటలు, వంజంగి హిల్స్, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, చింతపల్లి మండలంలో తాజంగి రిజర్వాయర్, చెరువులవేనం మేఘాల కొండ, లంబసింగి, యర్రవరం జలపాతం తదితర ప్రాంతాలను పర్యాటకులు సందర్శించారు. పాడేరు మండలంలోని వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో కిటకిటలాడింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, తదితర రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు కూడా శనివారం సాయంత్రానికే పాడేరుకు చేరుకున్నారు. కుటుంబాలతో వచ్చిన వారంతా పాడేరులో లాడ్జిల్లో రాత్రి బస చేసి వేకువజామున 5 గంటలకు వంజంగి మేఘాల కొండను తరలి వచ్చారు. మరికొందరు పర్యాటకులు నేరుగా వంజంగి ప్రాంతానికి చేరుకుని అక్కడ రిసార్ట్స్‌లో క్యాంప్ ఫైర్‌లు, గిరిజన సంప్రదాయ థింసా న ృత్యాలు, సాంస్క ృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఉదయాన్నే కొండకు చేరుకున్నారు. గత వారం రోజులుగా చలి తీవ్రత, మంచు అధికంగా ఉండడంతో పర్యాటకులు ప్రక ృతి అందాలను తిలకిస్తూ పరవశించిపోయారు. మేఘాల కొండపై పాల సముద్రాన్ని తలపించే మంచు మేఘాలు, సూర్యోదయం వేళ మంచును చీల్చుకుని వచ్చే భానుడి కిరణాలు పర్యాటకుల మదిని దోచుకున్నాయి. మేఘాల కొండను ఆదివారం 3,500 మంది పర్యాటకులు సందర్శించగా, అటవీ శాఖ ఆధ్వర్యంలోని ఎకో టూరిజానికి రూ.1,60,680 ఆదాయం వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. పర్యాటకుల తాకిడి అధికంగా ఉండడంతో సీఐ డి.దీనబంధు పర్యవేక్షణలో ఎస్ఐ ఎల్.సుందరరావు బ ృందం ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతానికి పర్యాటకుల తాకిడి నెలకొంది. వివిధ జిల్లాల నుంచి సందర్శకులు భారీగా తరలిరావడంతో జలపాతం పరిసరాలు కిటకిటలాడాయి. పర్యాటకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. స్నానాలు చేస్తూ, సెల్ఫీలు దిగుతూ కేరింతలు కొట్టారు.

# కిడ్నీల్లో రాళ్ల సమస్య రాకూడదంటే?

ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో కిడ్నీలో రాళ్లు ఒకటి. ఈ రాళు అనేవి ఖనిజ లవణాల వల్ల ఏర్పడే గట్టి స్ఫటికాలు. ఇవి మూత్ర నాళం ద్వారా బయటకు వచ్చేటప్పుడు తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. జన్యుపరమైన కారణాలు, ఆరోగ్య సమస్యలు ఒక కారణమైతే.. మన ఆహారపు అలవాట్లు కూడా వీటి పెరుగుదలకు ప్రధాన కారకాలు అవుతాయట. ఈ క్రమంలో కొన్ని రోజువారీ అలవాట్ల మార్పుల వల్ల వీటిని నివారించవచ్చంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. తగినంత నీరు తాగడం, క్యాల్షియం సమతుల్యతను పాటించడం, ఉప్పు తగ్గించడం వంటివి కిడ్నీల ఆరోగ్యానికి చాలా ముఖ్యమంటున్నారు. కిడ్నీలో రాళ్లను నివారించడానికి అత్యుత్తమ మార్గం ఇదేనంటున్నారు నిపుణులు. రోజూ కనీసం 2.5 నుంచి 3 లీటర్ల నీరు తాగాలని సూచిస్తున్నారు. ఇది మూత్రాన్ని పలుచబరిచి, రాళ్లు ఏర్పడే ఖనిజాల సాంద్రతను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగడం వల్ల సిట్రేట్ స్థాయిలు పెరిగి, రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తాయని తెలియజేస్తున్నారు. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రంలో క్యాల్షియం స్థాయిలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. దీనివల్ల రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చస్తున్నారు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఉప్పగా ఉండే స్నాక్స్ తగ్గించాలని సూచిస్తున్నారు. మాంసం, చేపలు ఎక్కువగా తినడం వల్ల మూత్రంలో క్యాల్షియం, యూరిక్ యాసిడ్ పేరుకుపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటికి బదులుగా బీన్స్, పప్పులు, టోఫు వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.



సరైన మోతాదులో క్యాల్షియం : క్యాల్షియం తగ్గించడం కంటే.. ఆహారం ద్వారా సరైన మోతాదులో తీసుకోవడం వల్ల కిడ్నీ రాళ్లను నివారించవచ్చంటున్నారు నిపుణులు. ఇది ప్రేగులలోని ఆక్సలేట్‌లతో కలిసి.. అవి శరీరం గ్రహించకుండా చేస్తుందని చెబుతున్నారు. పాలు, ఆకుకూరలు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో క్యాల్షియం సప్లిమెంట్లను నేరుగా వాడకుండా వైద్యుల పర్యవేక్షణలో వాడాలని సూచిస్తున్నారు. ఆహారం ద్వారా క్యాల్షియం పొందడం అన్నిటికంటే ఉత్తమం అని పేర్కొంటున్నారు. మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, భాస్వరం అధిక స్థాయిలో ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయని అధ్యయనం పేర్కొంది. పాలకూర, స్విస్ చార్డ్, నేవీ బీన్స్, బీట్‌రూట్, బాదం వంటి కొన్ని అధిక ఆక్సలేట్ ఆహారాలను పరిమితం చేయలని అధ్యయనం పేర్కొంది. ఇవి కాల్షియంతో కలిసి రాళ్లుగా మారతాయంటున్నారు నిపుణులు. అందుకే, వీటిని మితంగా తీసుకోవాలని చెబుతున్నారు.

పొటాషియం సోడియం ప్రభావాన్ని సమతుల్యం చేస్తుంది. అధిక పొటాషియం తీసుకోవడం వల్ల రక్త నాళాలు విశ్రాంతి పొందుతాయని, రక్తపోటు తగ్గుతూ సోడియం విసర్జించబడుతుందని అధ్యయనం పేర్కొంది. అరటి పండ్లు, నారింజలు, టమాటాలు, జీడిపప్పు, బాదం వంటివి ఆహారంలో పొటాషియం ఎక్కువగా ఉంటుందని తెలిపింది. విటమిన్-సి అధిక మోతాదులో తీసుకుంటే, అది శరీరంలో ఆక్సలేట్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రాళ్ల ముప్పు పెరుగుతుందంటున్నారు. కాబట్టి, సంబంధిత డాక్టర్ సలహా మేరకే సప్లిమెంట్లు వాడాలని వివరిస్తున్నారు. అధిక మోతాదులో విటమిన్ సి సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల కొంతమందిలో కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయని అధ్యయనం పేర్కొంది. ఒబెసిటీ వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు నిపుణులు. సరైన ఆహారం, వ్యాయామం ద్వారా బరువును నియంత్రణలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

చక్కెర ఎక్కు వగా ఉండే పానీయాలు కిడ్నీలో రాళ్ల ముప్పును పెంచుతాయంటున్నారు నిపుణులు. వీటికి బదులుగా నీరు లేదా హెర్బల్ టీ లాంటివి ఎంచుకోవాలని తెలియజేస్తున్నారు.

# మాయిశ్చరైజర్లన్నీ మంచివి కావు! –



పొద్దున్నే లేస్తే పొగమంచు, రాత్రయితే దుప్పటి కప్పుకోవాలనిపించేంత చలి, పొడిబారిన చర్మం, పగిలిన పెదాలు! వీటితో ఇబ్బంది పడుతుంటారు జనం. వాటికి సొబగులు అద్దడానికి ఉపయోగించే క్రీమ్స్ అన్నీఇన్నీ కావు. మరి, ఈ మాయిశ్చరైజర్లన్నీ మన చర్మానికి మేలు చేస్తాయా? అంటే.. కానే కాదు అంటున్నారు నిపుణులు. చూసుకోకుండా పూసుకుంటే చర్మానికి చేటే అంటున్నారు! ఈ క్రమంలో మాయిశ్చరైజర్ల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో చలికి చర్మం పొడిబారుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి చాలామంది మార్కెట్లో దొరికిన ఏదో ఒక మాయిశ్చరైజర్ వాడుతుంటారు. అయితే, వాటిని ఇష్టాను సారంగా వినియోగిస్తే పలు చర్మ సంబంధిత సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్?లో లభించే క్రీమ్స్ చర్మానికి రక్షణ కోసమే కాకుండా మంచి సువాసన, రంగు, మెరుపుదనం ఉండేలా తయారు చేస్తున్నారు. చాలా మంది జనం వీటిని ఉదయం లేచిన వెంటనే, నిద్రకి ముందు శరీరానికి రాస్తుంటారు. కానీ, వీటిలో వివిధ రకాల హానికర రసాయన పదార్థాల సమ్మేళనాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు క్రీమ్స్?లో ఈ కెమికల్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో కొన్ని క్యాన్సర్ కారకాలుగా ఉన్నాయని అధ్యయనం పేర్కొంది. ఈ కెమికల్ ఉన్న క్రీమ్స్ వాడితే చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. తద్వారా గాలి ప్రసరణను అడ్డుకుంటుంది. దీని వల్ల చర్మం పైన దురుద వస్తుంది.

శ్వాసకోస సమస్యలు, చికాకు, అలెర్జీ లాంటి సమస్యలు వస్తాయని అధ్యయనం పేర్కొంది.

చర్మంలోని సహజ నూనెలను తొలగించి పొడిబారడం, చికాకును పెంచుతుంది.

యూరియా, లాక్టిక్ యాసిడ్, లానోలిన్, ప్రొపైలిన్ గ్లైకాల్, చమోమిలే నూనె వంటివి కాంటాక్ట్ డెర్మటైటిస్?కు దారితీస్తాయి. చర్మం ఎర్రబడడం, దద్దుర్లు, రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు, పొట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి.

ఈ కాలంలో ఉండే చల్లటి, తక్కువ తేమ కలిగిన గాలి కారణంగా చర్మంలోని నీటి శాతం తగ్గిపోతుంది. దీంతో చలికి తట్టుకునేందుకు చాలా మంది రూమ్? హీటర్లు వాడుతారు. అయితే.. ఇది చర్మంలో నీటి శాతం తగ్గే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దాంతో చర్మకణాలు అసాధారణంగా తొలగిపోతాయట. అయితే, వాతావరణంతోపాటు మన రోజువారీ అలవాట్లు సైతం ఈ సమస్యకు దారితీస్తాయని నిపుణులు చెబుతున్నారు. చలికి తట్టుకోలేక ఎక్కువ మంది వేడినీటితో స్నానం చేస్తారు. దీనివల్ల చర్మం సహజత్వాన్ని కోల్పోయి పొడిబారుతుందని చెబుతున్నారు. సాధారణ చర్మంపై మాయిశ్చరైజర్‌ను దీర్ఘకాలికంగా ఉపయోగించడం వల్ల చర్మం హైడ్రేషన్ స్థితికి లేదా సోడియం లారిల్ సలేట్‌కు గురికావచ్చని అధ్యయనం పేర్కొంది. శరీరంలో తక్కువ నూనె గ్రంథులు ఎక్కడ ఉంటే.. అక్కడ చర్మం పొడిబారడం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాళ్లు, చేతుల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంటుందని అంటున్నారు. దాంతో శరీరానికి కృత్రిమ తేమను అందించి మ ృదువుగా మార్చడానికి జనాలు వివిధ రకాల లోషన్లు వాడుతుంటారని పేర్కొంటున్నారు. అయితే.. వాటిలో ఉండే రసాయనాలు అనేక రకాల సమస్యలకు కారణమవుతాయని హెచ్చరిస్తున్నారు. అందుకే క్రీమ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు. మాయిశ్చరైజర్లు, ఇతర ఉత్పత్తులు సున్నితమైన చర్మం ఉన్నవారికి మంచితోపాటు హాని కూడా చేస్తున్నాయని అధ్యయనం పేర్కొంది. చర్మం గరుగ్గా మారడం, పొట్టురాలడం, పగుళ్లు ఏర్పడడం, మ ృదుత్వం కోల్పోవడం వంటివి కనిపిస్తాయంటున్నారు నిపుణులు. ఎక్జిమా, సొరియాసిస్ ఉన్నవారికి మరింత ఎక్కువగా ఇబ్బంది కలుగుతుందని చెబుత న్నారు.

# యువత పెరుగుతున్నా.. ఉద్యోగాలే కరువు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఈ నెలలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్ (ఎన్‌సిఎఇఆర్) విడుదల చేసిన నివేదిక స్పష్టమైన హెచ్చరికను జారీ చేసింది. 'దేశంలో ఉపాధి అవకాశాలు ఉద్యోగాలకు దారులు' పేరిట విడుదలైన ఈ నివేదిక పలు ఆందోళనకరమైన అంశాలను బయటపెట్టింది. దేశంలో పనిచేసే వయసున్న వారు.. ముఖ్యంగా యువత, మహిళల జనాభా వేగంగా పెరుగుతోందని, వారికి అవస రమైన స్థిరమైన ఉపాధిని అందించలేకపోతున్నామని నివేదిక తెలిపింది. తయారీ, సేవలు, ఎంఎస్‌ఇఎంలలో కార్మికుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వృత్తిపరమైన శిక్షణను అందించలేకపోతే 2040వ దశకం నాటికి దేశ జనాభా డివిడెండ్ గణనీయంగా పడిపోతుందని చెప్పింది. దేశంలో పెరుగుతున్న యువత మనకు వ్యూహాత్మకమైన ఆర్థిక బలం చేకూరుస్తుందని పాలకులు చెబుతుంటారు. భారతదేశపు అత్యున్నత ప్రాధాన్యతల్లో యువత ఒకటని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ అంటారు. యువ సమూహం సంపన్న భారతావనికి అతి పెద్ద లబ్ధిదారులని, భాగస్వాములని ఆయన అభివరి?స్తారు. వాక్చాతుర్యానికి, వాస్తవికతకు మధ్య పెరుగుతున్న అంతరాన్ని ఎన్‌సిఎఇఆర్ డేటా వేలెత్తి చూపింది. గత ఏడు సంవత్సరాల కాలంలో దేశంలో పనిచేయగలిగిన వయసున్న వారి సమూహంలో సుమారు తొమ్మిది కోట్ల మంది చేరారు. ఆరు కోట్ల మందికి మాత్రమే ఉపాధి లభించింది. అంటే ప్రతి సంవత్సరం యాభై లక్షల ఉద్యోగాల కొరత ఏర్పడుతోందన్న మాట. శ్రామిక శక్తి భాగస్వామ్యం (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్) యాభై శాతం వద్ద స్థిరంగా ఉంది. యువతుల భాగస్వామ్యం ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. అధిక ఉపాధి లేని అధిక వృద్ధి ఒక ట్రెడ్‌మిల్ వంటిదని కార్మిక ఆర్థికవేత్త సంతోష్ వ్యాఖ్యానించారు. దాని కదలిక చాలా వేగంగా ఉంటుందని, కానీ పురోగతి తక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు. ఆర్థిక వృద్ధి, ఉపాధి వృద్ధి మధ్య అంతరం అధికంగా ఉంటోంది. తయారీ, సేవల రంగాలలో యాజమాన్యాలు కార్మికులకు బదులుగా యంత్రాలను ఉపయోగించుకుంటూ ఆటోమేషన్‌పై దృష్టి సారిస్తున్నారు. దేశంలో కార్మికులు, మూలధన నిష్పత్తి పోల్చదగిన ఆదాయ స్థాయిలో ఉన్న దేశాల కంటే తక్కువగా ఉంది. కార్మికుల భాగస్వామ్యం అధికంగా ఉండే దుస్తులు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఇప్పుడు ఆటోమేటెడ్ ఉత్పత్తి నమూనాల వైపు మారుతున్నాయి. వ్యవసాయ రంగం సుమారు 45 శాతం కార్మిక శక్తికి ఉపాధి కల్పిస్తోంది. అది కీలక ఆర్థిక సూచీ అయిన జివిఎ (గ్రాస్ వాల్యూ యాడెడ్)కి కేవలం 15 శాతాన్ని మాత్రమే అందిస్తోంది. 'దేశంలో పారిశ్రామికీకరణ చాలా తక్కువగా, ఆలస్యంగా జరిగింది. విస్తృత తయారీ రంగాన్ని నిర్మించుకోకుండానే సేవలు అందిస్తున్నాము. ఫలితంగా తక్కువ ఉత్పాదక పనుల నుంచి లక్షలాది మందిని బయటికి పంపుతున్నాము' అని మాజీ ప్రధాన గణాంకవేత్త ప్రణబ్ సేన్ తెలిపారు. నిపుణులు సరిగా లభించనప్పుడు కార్మికులకు ఉపాధి బలహీనపడుతుంది. దేశంలోని శ్రామిక శక్తిలో కేవలం నాలుగు శాతం మంది మాత్రమే అధికారికంగా వృత్తిపరమైన నైపుణ్యాన్ని పొందారు. అనధికారిక అప్రెంటీస్ షిప్‌లు అనేకం ఉన్నప్పటికీ అవి స్థిరమైన నైపుణ్యాన్ని అందించడం లేదు. కార్మికులు ఎంతగా వృత్తిపరమైన శిక్షణ పొందుతారో అంతగా ఉపాధిని చేజిక్కించుకుంటారు. దేశంలో శిక్షణ వ్యవస్థ బలహీనంగా ఉన్నదని నైపుణ్యాభివృద్ధి నిపుణురాలు అనితా రాజన్ చెప్పారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు, బలహీనమైన పారిశ్రామిక సంబంధాలు, పేలవంగా ఉన్న నియామకాలు వ్యవస్థను బలహీనపరుస్తున్నాయని వివరించారు. మన దేశం లక్షలాది మందికి శిక్షణ ఇస్తోంది కానీ దానిని అందిపుచ్చుకొని ప్రయోజనం పొందుతున్న వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది. తయారీ రంగం 8.2 శాతం, సేవల రంగం 9 శాతం మేర విస్తరిస్తే 2030 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 8 శాతం జివిఎ వృద్ధి సాధిస్తుందని ఎన్‌సిఎఇఆర్ అంచనా వేసింది. అంటే తయారీ రంగం ఏటా 71,543 ఉద్యోగాలు, సేవల రంగం 2,79,130 ఉద్యోగాలు కల్పించాలన్న మాట. కార్మికులను పరిశ్రమలు ప్రోత్సహించేలా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకుంటే ఉపాధి బాగానే పెరుగుతుంది. ముఖ్యంగా వస్త్రాలు, దుస్తులు, పాదరక్షల రంగాలలో ఉపాధి 53 శాతం, వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లలో ఉపాధి 79 శాతం పెరగవచ్చు. అధికారికంగా శిక్షణ పొందే కార్మికుల సంఖ్య తొమ్మిది శాతం పాయింట్లు పెరిగితే 2030 నాటికి 93 లక్షల అదనపు ఉద్యోగాలను సృష్టించవచ్చు. శ్రామికుల అవసరం ఎక్కువగా ఉన్న రంగాలలో నిపుణుల సంఖ్య 12 శాతం పాయింట్లు పెరిగితే ఉపాధి అవకాశాలు 13 శాతం పెరుగుతాయి. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే లోతైన సంస్కరణలు అవసరం. అర్హత కలిగిన అధ్యాపకులను నియమించి, పారిశ్రామిక సంబంధాలను బలోపేతం చేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది.

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్, పతాకం న్యూస్:** హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.




## అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కృష్ణప్ప గౌతమ్



భారత క్రికెటర్, కర్ణాటక ఆల్‌రౌండర్ కృష్ణప్ప గౌతమ్ తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. సోమవారం అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. బెంగళూరులోని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ మీడియా లాంజ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు. ఈ కార్యక్రమానికి కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందర్, కార్యదర్శి సంతోష్ మీనన్ హాజరయ్యాడు 37 ఏళ్ల గౌతమ్, 2021 జూలై 23న శ్రీలంకపై తన ఏకైక అంతర్జాతీయ వన్డే మ్యాచ్ ఆడారు. ఆ మ్యాచ్‌లో వికెట్ కీపర్ మినోద్ భానుకను ఔట్ చేసి తన ఏకైక అంతర్జాతీయ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ద్వారా కృష్ణప్ప గౌతమ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2021 వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేయడంతో, అప్పటివరకు అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2024 మే నెలలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచే ఐపీఎల్‌లో అతడి చివరి మ్యాచ్. ఐపీఎల్‌లో 36 మ్యాచ్‌లలో, ఈ ఫ్లెక్సిబుల్ బౌలింగ్ ఆల్‌రౌండర్ 247 రన్స్ స్కోర్ చేశాడు... అలాగే 21 వికెట్లు తీశాడు. దేశీయ క్రికెట్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు, 32 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 737 రన్స్ చేసి, 116 వికెట్లు సాధించాడు. లిస్ట్ ఎ మ్యాచ్‌లలో అతను 32 మ్యాచ్‌లలో 400 రన్స్ స్కోర్ చేసి, 51 వికెట్లు తీశాడు, అతని టీ20 కెరీర్‌లో 49 మ్యాచ్ లలో 454 రన్స్ మరియు 32 వికెట్లు సాధించాడు. ముఖ్యంగా 2019 కర్ణాటక ప్రీమియర్ లీగ్‌లో బళ్లారి టస్కర్స్ తరఫున ఆడుతూ ఒకే మ్యాచ్‌లో 56 బంతుల్లో 134 పరుగులు చేసి, ఆ తర్వాత బౌలింగ్‌లో 15 పరుగులకే 8 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు.

## మళ్లీ ఫామ్‌లోకి వస్తా: సూర్యకుమార్



టీ20 ప్రపంచ కప్ 2026కి సంబంధించి టీమిండియా తుది జట్టును సెలక్టర్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే టీ20 ఫార్మాట్‌లో టీమిండియా అదుతేంగా రాణిస్తుంది. కానీ కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఫామ్ అందరికీ ఆందోళన కలిగిస్తుంది. ఫామ్ లేమి వల్లే టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను జట్టు నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీ ముందు జట్టు సారథిని తొలగిస్తే పద్ధతిగా ఉండదన్న ఉద్దేశంతోనే సూర్యకు ఆఖరి అవకాశంగా జట్టులో చోటు కల్పించారు. అయితే తన పేలవ ప్రదర్శనపై సూర్య స్పందించాడు.

'క్రీడలు మనకు చాలా నేర్పుతాయి. ప్రతి ఆటగాడి కెరీర్‌లో తాము ఇంకా నేర్చుకోవాల్సిన దశలో ఉన్నామని అనిపించే సమయం ఒకటి వస్తుంది. ప్రస్తుతం నేను అలాంటి 'లెర్నింగ్ ఫేజ్'లోనే ఉన్నాను. అయితే నా జట్టులోని 14 మంది సహచర ఆటగాళ్లు నా బాధ్యతను పంచుకుంటున్నారు. నేను మళ్లీ మునపటిలా ఫామ్ అందుకుంటే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు.

పరీక్షల్లో మనకు తక్కువ మార్కులు వచ్చాయని చదువు మానేయం కదా? ఎక్కువ మార్కులు సాధించేందుకు మరింత కష్టపడతాం. నేను కూడా ఇప్పుడు అదే చేస్తున్నా. నేను చాలా పాజిటివ్‌గా ఉన్నాను. కఠినంగా శ్రమిస్తున్నాను. త్వరలోనే పరుగుల వేట మొదలవుతుందనే నమ్మకం నాకుంది' అని సూర్య ధీమా వ్యక్తం చేశాడు.




# మొన్న నిధి అగర్వాల్.. నేడు సమంత.. సేమ్ సీన్ రిపీట్!



మొన్న హీరోయిన్ నిధి అగర్వాల్‌కు లులు మాల్‌లో 'ది రాజా సాబ్' సినిమా పాట విడుదల సందర్భంగా చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఇప్పుడు హైదరాబాద్‌లో ఓ షోరూమ్ ఓపెనింగ్ సందర్భంగా అలాంటి అనుభవమే సమంతకూ ఎదురైంది. కార్యక్రమం ముగిశాక తిరిగి వెళుతున్న ఆమెను చూసేందుకు అంతా ఒక్కసారిగా దూసుకొచ్చారు. దాంతో తన వ్యక్తిగత సెక్యూరిటీ సాయంతో అతికష్టం మీద అక్కడి నుంచి ఆమె బయటపడ్డారు. ఈ ఘటన తాలూకు వీడియో బయటకు రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. దాంతో అభిమానుల ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చెక్‌పోస్ట్ ప్రాంతంలో సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవానికి సామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆమె అభిమానులు భారీగా తరలివచ్చారు. అయితే, షోరూమ్ ఓపెనింగ్ కార్యక్రమం ముగిసిన అనంతరం సమంత బయటకు వచ్చి తన కారు వద్దకు వెళుతుండగా ఫ్యాన్స్ ఒక్కసారిగా ఆమెను చూసేందుకు ఎగబడ్డారు. ఆమెను చుట్టుముట్టి సెల్ఫీల కోసం ప్రయత్నించారు.

దాంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పి, ఆమె కారు వరకు వెళ్లడం కూడా కష్టంగా మారింది. దీంతో వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బంది అతికష్టం మీద సమంతను అభిమానుల గుంపు మధ్య నుంచి తప్పించి కారు ఎక్కించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.

# మళ్లీ వస్తున్న 'అబ్బాస్'



కొన్నేళ్లుగా న్యూజిలాండ్‌లో స్థిరపడిన ప్రేమదేశం హీరో ఈ చిత్రంతో అబ్బాస్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభం ఒకప్పటి లవర్ బాయ్, 'ప్రేమదేశం' చిత్రంతో తెలుగు యువత హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటుడు అబ్బాస్ వెండితెరపైకి పునరాగమనం చేస్తున్నారు. చాలా కాలం తర్వాత ఆయన నటిస్తున్న చిత్రం 'హ్యాపీ రాజ్'. ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అబ్బాస్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రచార చిత్రాన్ని (ప్రోమో) మేకర్స్ విడుదల చేశారు.

దక్షిణాది భాషల్లో అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించిన అబ్బాస్, కెరీర్ మంచి దశలో ఉండగానే సినిమాలకు దూరమయ్యారు. ఆ తర్వాత న్యూజిలాండ్‌లో స్థిరపడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'హ్యాపీ రాజ్' సినిమాతో ఆయన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తుండగా, గీతా కైలాసం, జార్జ్ మరియన్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

మరియా రాజా ఎలాంచెళియన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు. బియాండ్ పిక్చర్స్ పతాకంపై జైవర్ధ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విడుదలైన ప్రోమో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత అబ్బాస్‌ను మళ్లీ తెరపై చూసేందుకు ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'ధురంధర్'లో తమన్నాను ఎందుకు తీసుకోలేదు?



రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన 'ధురంధర్' భారీ హిట్ ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డులను బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. సినిమా కథతో పాటు పాటలు కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుం టున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాల్లో ఎక్కువగా చర్చకు వచ్చిన పాట "శరరత్". ఈ పాట గురించి తాజాగా బయటకు వచ్చిన ఒక విష యం ఇప్పుడు సో షల్ మీడియాలో వైరల్ అవు తోం ది. ఈ సాంగ్‌లో మొదటిగా స్టార్ హీరోయిన్ తమన్నా పేరు వరిశీలనలోకి వచ్చిందని సమాచారం. అయితే ఈ విషయంలో దర్శకుడు ఆదిత్య ధర్ తీసుకున్న నిర్ణయం ఆసక్తికరంగా మారింది. ఒక ఇంటర్వ్యూలో కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ మాట్లాడుతూ, "శరరత్" పాటకు తమన్నాను ఎంపిక చేస్తే బాగుంటుందని నేను సూచించినప్పటికీ, దర్శకుడు మాత్రం ఇందుకు అంగీకరించలేదని వెల్లడించారు.

ఆదిత్య ధర్ అభిప్రాయం ప్రకారం, తమన్నా లాంటి స్టార్ ఈ పాటలో కనిపిస్తే ప్రేక్షకుల దృష్టి కథపై కాకుండా, ఆమె డ్యాన్స్, గ్లామర్‌పైనే కేంద్రీకృతమయ్యే అవకాశం ఉందట. దాం తో ఈ పాట కథ ప్రవాహానికి అడ్డుగా మారే ప్రమా దం ఉందని ఆ యన భా వించార ట. ఈ కారణంతోనే ఈ సాంగ్‌ను సాధారణ కమర్షియల్ ఐటమ్ నెంబర్‌గా మార్చకుండా, కథలో సహజంగా కలిసిపోయేలా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నా డట. అదే ఆలోచనతో, స్టార్ ఇమేజ్ కంటే నటనకు ప్రాధాన్యం ఇచ్చే ఇద్దరు యువ నటీమణులు అయేషా ఖాన్, క్రిస్టల్ డిసౌజాలను ఎంపిక చేశారని తెలుస్తోంది. ఈ నిర్ణయం వల్ల "శరరత్" పాట కథలో భాగంగా ప్రేక్షకులకు మరింత బలంగా కనెక్ట్ అయిందని సినీ వర్గాలు అంటున్నాయి.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**